


# తేలిపోయిన మనిషి

— ఎ.యం. అయోధ్యారెడ్డి

"నువ్వు ఆడదానివి కావు, ఛీ!" — మితి మీరిన ఆగ్రహాన్ని అణుచుకోలేక కసిదీరా నేలమీద ఉమ్మేశాడు వరదరాజు.

సరస్వతి కోపం పట్టలేక పోయింది. చకచకా నడిచి వచ్చి అతని చెంపమీద ఈడ్చి కొట్టింది— —"కళ్ళు నెత్తి మీదికొచ్చాయిమిట్రా? ఎవరి ముందు నిలబడి మాట్లాడుతున్నావో తెలుసా?" అన్నది రౌద్రంగా.

"ఆ... తెలుసు!" వరదరాజు చీత్కారం చేశాడు. —"ఒక బజారు మనిషి కన్నా హీనమైన ఆడదాని ముందు. నువ్వు నా అక్కయ్యవని తలపుకొస్తే... సిగ్గుతో వెలివిరిగి పోతుంది ప్రాణం. అందమైన ఈ భవనంలో హాయిగా కులుకుతూ ఉండగానే సరిపోయిందా? లోకమంతా నీ గురించి ఏమనుకొంటుందో తెలుసా...? ఛీ...ఛీ...! ఈ ఉంపుడు కత్తె బతుకు బతికే బదులు ఎందులో పన్నా పడి చావకూడదూ?"

సరస్వతి కొద్దిసేపు కోపం మర్చిపోయి, తమ్ముని కేసి బిత్తరపోయి చూసింది — ఏమైంది వీడికీ రోజు ? ఎందుకిలా ఆవేశపడుతున్నాడు? నోట్లో నాలుకే లేనట్లుగా ఉండేవాడు— ఎలా అన గలుగుతున్నాడు అంతంత మాటలు ?

ఆమె కేమీ అర్థం కాలేదు, మెల్లగా తమ్ముడి దిశగా నడిచింది. అతని చేతిని ప్రేమగా తన చేతిలోకి తీసుకోబోయింది కాని, వరదరాజు ఆ చేతిని దూరంగా విదిలించి కొట్టి... పక్కకి జరిగి నిలబడ్డాడు

ఎర్రటి మొహం అతనిది. ఇప్పుడీ ఆవేశంవల్ల అది మరింత ఎర్రబడింది. తలలోంచి అంతు లేకుండా స్వేద బిందువులు ప్రవహించి, చెంపల మీదుగా క్రిందకు జారిపోతున్నాయి.

"వరదా! నా మాట విను. ఇంత ఆవేశం పనికి రాదు నీకు —" సరస్వతి లాలనగా అంది.

వరదరాజు నిర్లక్ష్యంగా తల ఎగురవేశాడు — "నీ తెచ్చికోలు ప్రేమ నాకేం అక్కర్లేదు. ఈ మురికికొంపలో ఇంకొక్క క్షణం కూడా ఉండను. ముందు నే నడిగిన డబ్బు పారేస్తావా ..? లేదా...?"

"వరదా! ఏమిటి నీకీ వెర్రి..? బయట ఎవరివో చెప్పుడు మాటలు విని స్వంత అక్కనే వదిలి వెళ్ళిపోతావా...? అమ్మా... నాన్నాలేని నిన్ను.. అన్నీ నేనే అయి ఇంతప్పట్నుండి పెంచాను. అందుకు నువ్విచ్చే ప్రతిఫలం ఇదా...?"

"లేదు! నీ నీడ కూడా నా మీద పడటానికి నేనొప్పుకోను. నీ చరిత్ర తెలిసీ.... నీ ఇంట్లో ఉండటం కన్న... బయట కుక్క చావు చచ్చినా పరవాలేదు—"

"అయితే నా వద్ద డబ్బు లేదు. ఒక వేళ ఉన్నా నీకివ్వను. తోడబుట్టిన దాన్ననే భావమన్నా లేకుండా నన్ను అంతలేసి మాటలంటున్నావ్, నా డబ్బు ఎలా అక్కరకొస్తుంది రా నీకు...?"

వరదరాజుకు వెంటనే మాటలు దొరకలేదు. కొద్దిసేపు అక్కకేసి చాలా తీక్షణంగా చూస్తుండి పోయాడు. తరవాత నిదానంగా అన్నాడు "నీ డబ్బు నేనేం ఇమ్మనటం లేదులే! నా వాటా

## అందంచిందే, శుభ్రమైన నల్లని జుట్టుకు అవసరం— కెఎమ్‌పి కొబ్బరినూనె ఇచ్చే సంరక్షణ.

కెఎమ్‌పి కొబ్బరినూనెలో ప్రకృతిలోగల విశిష్టత ఉంది. వెండిలా తెల్లని ప్రతి నూనె చుక్కాగూడా మీ జుట్టుని కుదుళ్ళనుంచి కొనలదాకా పెంపొందిస్తుంది. శీతాకాలంలో చుండ్రును దూరంచేస్తుంది; వేసవిలో, చర్మాన్నీ, జుట్టునూ ఎండనుంచీ, వేడినుంచీ కాపాడుతుంది. దాంతో యిక మీ జుట్టు శుభ్రంగా, తీరుగా, దువ్వుకోడానికి వీలుగా ఉంటుంది. రోజంతా.

"కెఎమ్‌పి. నేను అచ్చంగా సొంతంగా కోరుకునేది."
కె. ఆర్. విజయ




maa KMP 6 TEL A


వినాసం చేసి తెచ్చిన డబ్బా... పగలా వాళ్లా ఉన్నాయి నీ దగ్గిర, అడిప్పు."

సరస్వతి నిర్ఘాంత పోయింది ఆ మాటకు. తేరు కోవడానికి రెండు నిముషాలు పట్టింది. "ఎవరురా నీకా బావ..? నేను మోసం చేసిందెవర్ని...?" అన్నది.

వరదరాజు అదోలా నవ్వాడు — "అదంతా విప్పి చెప్పటం వల్ల... అసహ్యమే తప్ప సంభేదిగా మిగిలేదు గాని, చప్పున డబ్బు తీసుకురా!"

"నా దగ్గిర లేదు" — బింకంగా జవాబిచ్చింది సరస్వతి.

"ఏం? ఏమైంది..? నీ సొంత డబ్బు కూడా ఆ వెధవకే ఇచ్చావా?"

సరస్వతికి ఒళ్ళు మండు కొచ్చింది — "వెధవ ఎవర్రా?" అని అరిచింది బిగ్గరగా.

"ఇంకెవడు నీ ప్రియుడు శేషావతారంగాడు' ఏ మాత్రం జంకు గొంకు లేకుండా నిర్లక్ష్యంగా అన్నాడు వరదరాజు.

"నీ కీరోజు నిజంగానే మతి భ్రమించింది. ఈ మాట ఆయన వింటే నీ నాలుక చీరేస్తారు. మర్యాదగా 'బావ' అనలేవూ..?"

వరదరాజు చీదరింపుగా చూశాడు—

"బాగుంది! నీకు ప్రియుడైనంత మాత్రాన ప్రతి అడ్డమైనవాడూ నాకు బావ అవుతాడా...? ఆ లెక్కన ఊళ్ళో చాలా మందిని నేను 'బావా' అనే పిలవాల్సి వస్తుంది."

సరస్వతి ఆగ్రహం ఆపుకోలేక పోయింది. బిగ్గరగా కేకలు వేస్తూ తమ్ముని కసిదీరా తిట్టిపోయ సాగింది.


—"దుర్మార్గుడా! నోటి కెంతొస్తే అంత అనే యటమేనా? అమాయకపు వెధవ్వి కదాని ఊరు కొంటే హద్దు మీరి పోతున్నావు. ఆయన రానీ చెబుతాను. ఈరోజు నీ నాలుక కోసి పారేయించనిదే నేను నిద్రపోను—"

"అమాయకపు వెధవని కనుకనే ఇంతకాలం నిన్ను గౌరవించాను. మీరు చెప్పినట్లు విన్నాను. కాని నీ సంగతి అంతా తెలిసి పోయిందిప్పుడు నాకు. ఆయనట... ఆయన! కట్టుకున్న భర్తలావాడిని నోరారా ఎలా అనగలుగుతున్నావ్? ఛీ! ఎంత హేయమైన బ్రతుకు నీది? ఒక్కసారి వెనుదిరిగి చూసుకో. నన్నడిగితే ఇంత విషం తెచ్చిస్తాను. మింగి గుటుక్కు చప్పుడు కాకుండా చావు—"

ఇక అక్కడుండ లేక వెనుదిరిగాడు వరదరాజు. అయితే ఎదురుగా గుమ్మానికి మధ్యగా ఎప్పుడొచ్చి నిలబడ్డాడో శేషావతారం, వరదరాజు ఇటు తిరగ్గానే కాలెత్తి ఒక్క తాపు తన్నాడు. ఆ తాపుకి ఎగిరి దూరంగా పడ్డాడు వరదరాజు.

నడుముకున్న బెల్టు విప్పాడు శేషావతారం. మరో క్షణంలో వరదరాజు బిగ్గరగా ఆర్తనాదాలు చేస్తూ గదంతా పొర్లాడ సాగాడు.

—"దొంగ రాస్కెల్! పీకమొత్తు వస్త్రేయకుండా ముప్పొద్దులా మెక్కుతూ కొవ్వెక్కి పోయావు. ఎదుటి మనిషి ఎవరయింది కూడా ఖాతరు లేకుండా పోయింది నీకు. ఈ రోజు నీ పొగరంతా అణచేస్తాను—"




శేషావతారం అదే పనిగా బెల్టుతో కొట్టే దెబ్బలకు దైన్యంగా అరుస్తున్నాడు వరదరాజు. బాధకు తాళలేక ఒడ్డున పడిన చేప పిల్లలా గిలగిలా కొట్టుకుంటున్నాడు.

అప్పటి దాకా చూస్తూ నిలబడిన సరస్వతి మరింక చూడలేకపోయింది— "ఇంక చాలు... ఆపండి... చచ్చిపోతాడు వాడు" అంది శేషావతారానికి అడ్డంగా వెళ్ళి నిలబడుతూ.

"నువ్వుండు.. సరస్వతీ! వెధవ నీ రోజు చంపేస్తాను. నోటి కెంతొస్తే అంత పేలుతున్నాడు—" సరస్వతిని పక్కకి నెట్టేసి తిరిగి కొట్టసాగాడు శేషావతారం.

వరదరాజులో అరిచే ఓపిక చచ్చిపోయింది. దీనంగా మూలుగుతూ అటూ... ఇటూ పొర్లుతున్నాడు.

ఇంతలో... బయటునుంచి కైలాసపతి, అతని వెనకాలే మంజుల లోపలి కొచ్చారు. కైలాసపతి శేషావతారానికి స్వయానా అన్నయ్య. మంజుల శేషావతారం ఒక్కగా నొక్క గారాల కూతురు.

హాళ్ళిరువురూ లోపల కొస్తూనే... బెల్టుతో వీర విహారం చేస్తున్న శేషావతారాన్ని అడ్డుకొన్నారు. మంజుల వెళ్ళి తండ్రి చేతిలో బెల్టు లాక్కుని దూరంగా విసిరేసింది.

కైలాసపతి వంగి, కిందపడి మూలుగుతున్న వరదరాజుని లేవనెత్తాడు. వరదరాజు తొడుక్కున్న చొక్కా దెబ్బల తాకిడికి చిరిగి పేలికలైంది. వీపు నిండా వాతలు తేలాయి.

సరస్వతి హృదయం ద్రవించి పోయింది.తమ్ముడి దగ్గిరగా వచ్చి ఆప్యాయంగా ఒళ్ళు నిమురబోయింది. కాని, వరదరాజు దూరంగా విదిలించి కొట్టాడామెను.

"చూడు...చూడు, పొగరు పిసరెత్తు కూడా అణగలేదు వాడికి. రాస్కెల్! మళ్ళీ బెల్టు అందుకోమంటావు ట్రా చేతికి...?" తీక్షణంగా చూస్తూ అరిచాడు శేషావతారం.

కైలాసపతి అడ్డొచ్చాడు —'ఒరే శేషూ! పాపం.. ఎందుకు వాణ్ణిలా చావ బాదావు? చూడ్డానికి ఆకారమే తప్ప... నోట్లో నాలుకైనా లేదే వాడికి...!"

అన్నయ్య మాటలకి ఉలుకడింపుతో చూశాడు శేషావతారం వరదరాజు కేసి—"వీడికా—ఈ రాస్కెల్ గాడికి నోట్లో నాలుక లేదూ? సరస్వతిని గూర్చి ఈ రాస్కెల్ ఎన్నెన్ని మాటలన్నాడో నువ్వు విని ఉంటే... ఇప్పుడిప్పుడే పాతెయ్యాలనే వాడిని—" అన్నాడు కోపంగా

కైలాసపతి ఒక క్షణం పాటు... సరస్వతి ముఖంలోకీ, వరదరాజు మొహంలోకీ పరిశీలించి చూశాడు. తరవాత అతని భుజం తట్టి ప్రశ్నించాడు.

—"ఎందుకురా రాజా! అక్కయ్యను అలా మాటలనాల్సిన అవసర మే మొచ్చింది?"

ఆవేశంగా తలెత్తాడు వరదరాజు. "ఒక బజారు ఆడదానికి తన బ్రతుకు ఎంత నికృష్టమైందో ఎత్తి చూపాను. చెడిపోయిన జీవితాన్ని గడిపే బదులు... చావటం అని చెప్పాను తప్పా...?"

ఈ మాటకి కైలాసపతి —"తప్పు! అక్కను అలా అనకూడదు" అని మందలించాడు.

కాని, శేషావతారం ఆగ్రహం పట్టలేక తిరిగి కాలెత్తాడు తన్నడానికి.

"నాన్నా" — అంటూ తండ్రిని వారించింది మంజుల.

వరదరాజు ఇంక ఆ గదిలో ఉండలేక పోయాడు. అందరికేసీ ఒక మారు తీక్షణంగానూ, అసహ్యంగానూ చూసి, మెల్లగా బయటకు వెళ్ళి పోయాడు.

*        *        *

ఆ మర్నాడు ఉదయం —

'హోటల్ కైలాస్' లో కింద కౌంటర్లో కూర్చుని, బిల్సు అందుకొంటున్నాడు వరదరాజు. కైలాసపతి పని మీద బయటకు వెళ్ళాడు.

ఆ ఊళ్లో కల్లా పెద్దది హోటల్ కైలాస్. పై అంతస్తులో లాడ్జింగ్ సెక్షన్ ఉంది. దాని మేనేజిమెంట్ అంతా శేషావతారం చూసుకుంటాడు. కింది సెక్షన్ బోర్డింగ్ అండ్ టిఫిన్.

అది కైలాసపతి చూసుకుంటాడు.

వరదరాజు ఆరోజు చాలా పరధ్యానంగా ఉన్నాడు. కస్టమర్స్ పే చేస్తున్న బిల్సుని చాలా యాంత్రికంగా అందుకొంటున్నాడు.

అతని ఒళ్ళంతా పచ్చి పుండులా ఉంది. నిన్నటి దెబ్బలు అతని మీద చాలా ప్రభావాన్ని చూపాయి.

రాత్రంతా గిలగిల్లాడి పోయాడు. అక్క సరస్వతి దగ్గరగా వస్తే, కసురుకొని దూరం కొట్టాడు. ఇంట్లో అదరూ నిద్రపోయాక అతని గదిలో కొచ్చి వరదరాజు వళ్ళంతా, వేన్నీళ్ళతో కాపడం పెట్టింది మంజుల.

మంజుల ఇంటర్మీడియేట్ చదువుతోంది. ఎర్రగా... అందంగా ఉండే వరదరాజు అంటే మంజులకి అమిత ఇష్టం.. మంజుల దే కాలేజీలో చదువుకొంటుంది.

వరదరాజుకి పొద్దంతా కౌంటర్లో కూర్చోవాల్సి ఉంటుంది. అందుకని అతడు ఈవెనింగ్ కాలేజీలో బి.కాం చేస్తున్నాడు.

మంజుల అప్పుడే హోటల్లో అడుగుపెట్టింది— టైము పది గంటలు కావడానికి మరో పది నిముషాలు తక్కువుంది.

కౌంటర్లో కూర్చుని ఉన్న వరదరాజు కేసి చూసి, అందమైన చిరునవ్వు నవ్వింది. వయ్యారంగా నడిచి వెళ్ళి... మూలగా ఒక టేబుల్ముందు కూర్చొంది.

సర్వర్ స్పెషల్ కాఫీ ఒకటి తెచ్చి, అలవాటుగా ఆమె ముందు పెట్టాడు. అది త్రాగేసి లేచింది మంజుల.

కౌంటరు మీద రెండు మోచేతులూ ఆనించి, వరదరాజు దిశగా వంగి — "ఇప్పుడు ఒంట్లో ఎలా ఉంది డియర్? దెబ్బలు ఇంకా బాధ పెడుతున్నాయా?" అని ప్రశ్నించింది ఆప్యాయంగా.

లేదన్నట్లు, నిన్నగా తల ఊపుతూ, ప్రేమగా మంజుల కళ్ళలోకి చూశాడు వరదరాజు.

"నేను కాలేజీకి వెళుతున్నా!" — అంది మంజుల. ఒక క్షణం పోయాక తల ఊపి, —"మంజూ... మాట!" అని పిల్చాడు వరదరాజు.

"ఏమిటి?" వెళ్ళిపోయేదల్లా వెనుదిరిగిందామె.

"సాయంత్రం ఒకసారి లింక్ గార్డెన్‌కి రా. నీతో ఒక ముఖ్యమైన విషయం మాట్లాడాలి. ఆరు గంటలకి ఎదురు చూస్తుంటాను."

"అలాగే! కాని నీ కీరోజు కాలేజీ లేదేమిటి? ఆరు గంటలకి రమ్మంటున్నావ్?"

"నా కాలేజీ జీవితం నిన్నటి తోనే ఆఖరు గాని మంజూ.. నువ్వేళ్ళు! సరిగ్గా ఆరింటికి పార్కుకి మర్చిపోకుండా రా! ఏం..???"

—'తప్పకుండా!' మంజుల నవ్వేసి చేత్తో టాటా చెప్పి, బయటకు వెళ్ళిపోయింది.

ఆమె అలా వెళ్ళి పోగానే తిరిగి ఆలోచనలు చుట్టుముట్టాయి వరదరాజును. అతని ఆలోచనలు రెండ్రోజుల క్రితం గతాన్ని వెతుక్కుని వచ్చి... కళ్ళముందు పడేశాయి—

ఆరోజు సాయంకాలం...

వరదరాజు కాలేజి కని బయల్దేరాడు. కాని క్లాసు వరకూ వెళ్ళలేకపోయాడు. కారణం— కాంపౌండ్ లోనే స్నేహితులు తారస పడ్డారు.

అందరూ కలిసి ఎక్కడికో బయటి కెళ్తున్నారు.

వర రాజుని చూడగానే విశ్వం గుంపులోంచి ముందు కొచ్చాడు.

—"రేయ్ రాజూ! ఈ రోజు మన రమణగాడి బర్త్ డే. పార్టీ గ్రాండ్‌గా ఎరేంజి చేస్తున్నాడు. మనందరికీ రోజు కాలేజి ఇక్కడ కాదు—బార్‌లో"

అని తన విట్టుకి తానే బిగ్గరగా నవ్వుతూ వరద రాజు చెయ్యి పట్టుకుని లాక్కువెళ్ళాడు.

పీకలదాకా తిని, తాగి బార్ లోంచి బయటి కొచ్చారు స్నేహితులంతా. కొందరు ఎవరిళ్ళకు వాళ్ళు వెళ్ళిపోయారు. ఇంకా కొందరు మాత్రం అలా నడుచుకుంటూ ఊరు బయట వంతెన దగ



శీతాకాలంలో తడిఆరిపోయిన చర్మానికి
చిరునవ్వుతో వీడ్కోలు-పాండ్స్ కోల్డ్ క్రీమ్

శీతాకాలపు చలి, సున్నితమైన మీ చర్మాన్ని బాధిస్తోందా? మీ పెదవులపై చిరునవ్వును ఆరిపోయేలా చేస్తోందా? చర్మం తడి ఆరిపోతోందా? అయితే చర్మాన్ని సంరక్షించు కోడానికి ఇప్పుడు మీరు వాడాలి, ఆ తేమని ఆరిపోనియ్యకుండా చేసే, పోషణనిచ్చే సహజ రూపంలోని నూనెలను సమకూర్చే క్రీమ్, పాండ్స్ కోల్డ్ క్రీమ్. ముఖంపైన, పెదవులపైన, మోచేతులు, కాళ్ళు, అవసరమైన ఏ భాగానికైనా సరే రాయండి, పాండ్స్ కోల్డ్ క్రీమ్. ఇంక మిలమిలలాడే చర్మం మీది.




ఇప్పుడు వీలైన ట్యూబ్ ప్యాక్‌లో కూడా దొరుకుతోంది.

శీతాకాలంలో చర్మసంరక్షణకు సాటిలేనిది పాండ్స్

కొచ్చారు.

వంతెనకి అటు వైపు, ఇటువైపు సిమెంటు దిమ్మె మీద కూర్చున్నారు.

పున్నమి వెన్నెల కాస్తోంది. కింద కాలవలో నీళ్ళు నిశ్శబ్దంగా పారుతున్నాయి.

"—రేయ్! ఇక్కడ ఏ వెధవాయ్‌కన్నా పెళ్ళి అయ్యిందే వి(ట్రా...?" (తాగిన మైకంలో తడబడుతుంటే... ఉన్నట్టుండి అడిగాడు విశ్వం.

లేదన్నారు బదులుగా అందరూ.

—"ఎందుకురా...?" అని (పశ్న వేణురావ్ మధ్యలోంచి.

"పోనీ మీలో ఎవరన్నా ఆడదాన్ని రుచి చూశారు(ట్రా? అది కూడా ఏదవలేదా...?"— తిరిగి విశ్వమే అడిగాడు.

దీనికన్నా లేదన్నారు అంతా.

మాటల్లో కలుషితం భరించలేక వరదరాజు లేచి కొంచెం దూరంగా వెళ్ళి కూర్చున్నాడు. మిత్రుల మాటలు అక్కడికీ వినిపిస్తున్నాయి కాని, చేసేది లేక అట్లాగే ఉండిపోయాడు.

—"(ఫెండ్స్! మీరు గనక ఆడదాన్ని చూడాలనుకొంటే మాత్రం, ముందుగా ఆ సరస్వతి ఉంది చూశారు... దాన్ని చూడండి వింటున్నారా...?"

విశ్వం మాటలకి అంతా క్యూరియాసిటీతో ముందుకి వంగారు ఏమిటేమిటంటూ.

—"అదేరా! ఆ సూపర్ బ్యూటీ లేదూ... సరస్వతి..."

"అవు(నా... అదే...! ముప్ఫయ్ ఏళ్ళు దాటినా ఇంకా పదహారేళ్ళ దాన్లానే ఉంటుంది. ఆ కైలాస పతి లేడూ.... హోటల్ (ప్రొప్రయిటర్ వాడు లేవదీసుకొచ్చాట్ట దాన్ని పదేళ్ళ కింద. ఇప్పుడేమో వాడి తమ్ముడు శేషావతారం దీని హొయలు చూసి బస్సైపోయి., అన్నను బెదిరించి దాంతో తాను కులుకుతున్నాడు.—"

—మాటలు తడబడుతున్నా విశ్వం హుషారుగా చెప్పుకు పోతున్నాడు. ఎంతో ఉత్సాహంగా వింటున్నారంతా.

—"కొంపతీసి వరదరాజు గాడున్నాడా? ఇంటికెళ్ళలేదూ?" అప్పుడే గుర్తొచ్చినట్టు చుట్టూ పరకాయించి చూస్తూ (ప్రశ్నించాడు విశ్వం.

ఈ మాటకి రమణ, మొదలుగా గల ఒకరిద్దరు తలలు తిప్పి అటూ... ఇటూ చూశారు. కైపులో మూసుకు పోతున్న వారి కళ్ళకి కొంచెందూరంలో ఒక పక్కగా కూర్చొని ఉన్న వరదరాజు అగుపించ లేదు.

విశ్వం అందరి మధ్యనా కూర్చొని చెప్పసాగాడు— పదేళ్ళ కింద కైలాసపతి, సరస్వతి మొగుడికి టోకరా కొట్టి, దాన్ని లేవదీసుకొని ఈ వూరొచ్చాడు. అప్పుడతని వద్ద చిల్లికానీ లేదు కానీ, సరస్వతి దేహం మీద బోలెడన్ని నగలున్నాయి.

ఆ నగల మీది డబ్బుతో కైలాసపతి ముందుగా చిన్న హోటల్ (ప్రారంభించాడు. ఆ ఆదాయం చాలలేదతనికి. దాంతో డబ్బు కోసం మరో కొత్త పద్ధతి అవలంభించాడు, అదేమంటే— రాత్రుళ్ళు సరస్వతి ని పెద్ద పెద్ద బిజినెస్ మాగ్నేట్‌ల బంగాళాల్లోకి పంపించటం.

ఈ పద్ధతిన చాలా డబ్బు సంపాదించాడతను.

ఈలోగా చిన్నప్పుడే దేశాలు పట్టిపోయిన కైలాస పతి తమ్ముడు శేషావతారం అన్న ఆచూకీ తెలుసు కొని ఇక్కడికి చేరుకున్నాడు.

తమ్ముని తనతో ఉంచుకొని, హోటల్ బాగా అభివృద్ధి చేశాడు కైలాసపతి. అయితే — సరస్వతి కైలాసపతిని వదిలేసి, వాడి తమ్ముడు శేషావతారాన్ని వలల్లో వేసుకొంది.

కైలాసపతి అర్భకుడు. తమ్మునితో తగూ వడేంత పడేంత ధైర్యం అతనికి లేదు.

అంచేత, సరస్వతిని తిరిగి తన హేండోవర్‌లోకి తెచ్చుకొనే (ప్రయత్నం చేయకుండా మౌనం వహించాడు. ఇదిరా... సరస్వతి అనబడే ఆ సూపర్ బ్యూటీ కథ..."

చెప్పడం ఆపి నవ్వాడు విశ్వం —

"ఈ సంగతులన్నీ నీకెట్లా తెలుసురా?" కుతూహలంగా వింటున్న రమణ (ప్రశ్నించాడు.

—"కైలాసపతి హోటల్లో పనిచేసే అయ్యరు ఒకతను ఇప్పుడక్కడ పని మానేసి, మా హోటల్లో చేరాడు. వాడెలా తెలుసుకున్నాడో గాని ఈ రహస్యాలు నా చెవిన గూడా వేశాడు."

"ఒరేయ్ విస్సిగా!" అంతవరకూ మౌనంగా కూర్చున్న రాంబాబు అన్నాడు : "నీకు బుద్ధి లేదురా! పక్కన మంచి వయస్సులో ఉన్న కుర్ర దాన్నుంచుకుని, ఆ మూడు పదులు దాటిన సరస్వతిని రుచి చూడమంటావా? మంజులంటిదిగా శేషావతారంగాడి కూతురు—దానిమ్మపండులా ఎ(ర్రగా. దాని విష(యం ఏమిటి?"

రాంబాబు మాటలకి అవునంటే అవునన్నారు కొందరు.

—"ఇంతకీ ఈ మంజుల ఎవ్వ(రా? నిజంగా శేషావతారం కూతురేనా... లేక...??"

అంతా విశ్వంకేసి చూశారు, ఏం చెబుతాడోని. అతను తిరిగి గీతోపదేశం చేస్తున్న (శ్రీ కృష్ణుడిలా చెప్పాడు — " ఈ వూరికి రాకముందు... దేశాలు పట్టిపోయిన శేషావతారానికో భార్య ఉండేదిట. దానికి పుట్టిన బాపతు...ఇది—"

"అయితే మంజులా... వరదరాజుగాడు బావా మరదళ్ళు అవుతారన్నమాట!"

ఎవరో అన్నమాటకి —"అవును... అన్న మాటే..." అని నవ్వాడు విశ్వం.

"ఇంతకీ... నీకు మంజు కావాలా... లేక సరస్వతిరా విశ్వం...?" రమణ (ప్రశ్నించాడు.

"అబ్బే! మంజూ వద్దురా. ఎంతయినా మన రాజుగాడి లవ్వర్ కాదు(ట్రా అది? నాకు సరస్వతిఅయితే బావుంటుంది. మనం అనెక్స్‌పీరియన్స్‌డ్ కదా... అదైతే అనుభవమున్నది. మనకు రాని పాటాలు కూడా నేర్పుతుంది. కాదంటారా..??"

అంతా బిగ్గరగా నవ్వారీ మాటకు.

వరదరాజు అక్కడుండలేక పరుగులాంటి నడకతో వెనుతిరిగి వచ్చేశాడు.

* * *

"బిల్ తీసుకోండి...!" సర్వర్ గట్టిగా అరిచిన


దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత-డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్

ఏజంట్లు కావలెను

మీరు నిరుద్యోగులా? అధిక వ్యయములు, చదువు, బిడ్డల వివాహము, గృహ సమస్యల మూలంగా బాధ పడుచున్నారా? అయితే మంచి రాబడి గల ఉద్యోగము మరియు ఏజంట్ల కొరకు (వ్రాయండి. ( "తీరిక కాలంలో పెట్టుబడి లేకుండ రు. 400/—లు సంపాదించుట ఎలాగ?" ).

Eacho Radio & Transistor Co,
Post Box No. 9447, Delhi - 51.

ఉచితం! ఉచితం!!

తెల్ల మచ్చలు

అన్ని రకాల మచ్చలను, ఎరుపు రంగును మా (ప్రఖ్యాత మందు అయిదు రోజులలో పోగొట్టును. త్వరలోనే చర్మము మామూలు రంగు పొందును. (ప్రచారము నిమిత్తము ఒక సీసా మందు ఉచితంగా పంపబడును. వెంటనే (వ్రాయండి. వివరాలకు:

Bharat Ayurvedashram.
P.O. Katri Sarai (GAYA)

డా॥ పి.వి.కె. రావ్, B.A.



సెక్స్ స్పెషలిస్ట్
(వైద్య విద్వాన్-వైద్యాచార్య)
వివాహము వాయిదా వేయ నవసరము లేదు దుర్భ్యాసములవలన కలిగిన నరముల బలహీనత, సుఖవ్యాధులకు ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారా కూడ చికిత్స కలదు ... ...

రావూస్ క్లినిక్,
టి.బి.రోడ్, తెనాలి. ఫోన్: 700.

అరుపుకి ఉలిక్కిపడి, ఈ లోకంలోకి వచ్చాడు వరదరాజు.

అతని ఆలోచనలు గతంలోంచి వర్తమానంలో కొచ్చాయి.

కస్టమర్ అందించిన అయిదు రూపాయలు నోటందుకుని, చిల్లర తిరిగిచ్చేశాడు.

"ఏమిటండీ... ఈరోజు ఆదోలా ఉన్నారు." హోటల్‌కి రెగ్యులర్ కస్టమర్ గావును, చొరవగా ప్రశ్నించాడు.

"నేనా...? బాగానే ఉన్నాను మరేంలేదు..." అన్నాడు వరదరాజు నవ్వడానికి ప్రయత్నిస్తూ.

* * *

మంజుల కన్పించటం లేదు—

ఆరోజు ఉదయం నుంచీ మంజుల కన్పించటం లేదు. ఒక్క మంజులే కాదు—తోడుగా వరదరాజు కూడా మాయమయ్యాడు.

క్రితంరోజు సాయంత్రం బయట్నుంచి వాళ్ళిద్దరూ కలిసి రావటం చూశాడు కైలాసపతి. మామూలు విషయమే గనుక పట్టించుకోలేదు. రాత్రి మామూలుగా ఎవరి గదుల్లో వాళ్ళున్నారు.

ఉదయం చూస్తే ఇద్దరి కిద్దరు లేరు. ఇంట్లో ఉన్న డబ్బు ... నగలూ అన్నీ మాయం. ఏదేనా ఉత్తరం లాంటిది వ్రాసి ఉంటారేమోనని ఇల్లంతా వెదికారు. అట్లాంటిదేమీ లేదు.

వెర్రి .. నోరూ బాదుకొన్నారు అన్నదమ్ములిద్దరూ—డబ్బూ, నగలూ పోయాయని కైలాసపతి, ప్రాణప్రదమైన కూతురుకోసం శేషవతారమూ.

ఇద్దరికీ తెలుస్తూనే ఉంది — వరదరాజు మంజులని లేవదీసుకు పోయాడని కాని వాళ్ళ అంతరాత్మలు అంత త్వరగా ఈ నిజాన్ని అంగీకరించటం లేదు —

ఆరోజంతా శేషవతారం స్కూటరేసుకుని, ఊరంతా వెతికాడు. ఒక్క రోజులోనే పిచ్చివాడిలా అయ్యాడతను.

శేషవతారం ప్రపంచంలో ప్రాణప్రదంగా ప్రేమించేది ఏదైనా ఉందీ అనుకొంటే...అది తన కూతురు మంజుల.

సరస్వతి అంటే అతనికి మోజుంది. కాని అది ప్రేమ ఎట్లా అవుతుంది?

కైలాసపతి మాత్రం దిగాలుపడ్డ మొహంతో హోటల్లో కూర్చొని ఉన్నాడు. పోయిన డబ్బూ, నగలూ... గుర్తొస్తే చాలు, అతని గుండె బేజారెత్తి పోతూంది —

—గడచిన తన జీవిత కాలమంతా ఎన్నికష్టాలు పడాలో అన్నీ పడి ఎన్ని అవినీతి పనులు చెయ్యాలో అన్నీ చేసి, డబ్బు కోసం తినాల్సిన ప్రతి అడ్డమైన గడ్డీ తిని, ఆ సొమ్ము కూడబెట్టాడు.

అట్లాంటిది... ఇప్పుడు...!?'

అమాయకంగా ఉండే వరదరాజు గుర్తొస్తాడతనికి —

'దొంగ వెధవ! ఎంత పన్జేశాడు? ఇన్నేళ్ళు తన కష్టాన్నంతా గద్దలా తన్నుకుపోయాడు. నోట్లో వేలు పెడితే కొరకలేని వెర్రి సన్నాసి అనుకొన్నాడే గాని... వాడింతటి గుండెలు తీసిన బంటు అనుకో

**జీవితం అంటే ఏమిటి ? సగం ప్రతిభ, సగం అదృష్టం.**

— హాబ్స్

లేదు —

అసలు దీని కంతటికీ కారణం తన తమ్ముడు— బెల్టుతో వాడి వలా గొడ్డును బాదినట్టు బాది ఉండకపోతే... మేక లాంటి వరదరాజు గాడు పులిగా మారేవాడే కాదు.

ఇప్పు డేమనుకొని ఏం లాభం??

పారిపోయిన వాళ్ళు తమ కండ్లబాట్లో ఉంటారా? ఎక్కడున్నారో ... ఎంతదూరం పోయారో...?

తన మీద ప్రతీకారంతో వరదరాజుగాడు ఈ పని చేశాడనుకొన్నా ఈ మంజుది ఎంత వెర్రితనం? ఆ దగుల్బాజీగాడ్ని నమ్మి వాడి వెంట డబ్బూ... నగలతో సహా ఎట్లా వెళ్ళగలిగింది?

ఆ వెధవని ప్రేమించింది కాబోల్ను...ఇది... అయితే మాత్రం.... ముందు వెనుకలాలోచించొద్దూ.

ఆవేదనతో గుండె బద్దలవుతుంటే... కౌంటరు బల్లమీద తలానించి కళ్ళు మూసుకున్నాడు కైలాసపతి.

* * *

వారంరోజులు గడిచాయి —

శేషావతారం ఉండబట్టలేక పేపరు ప్రకటన కూడా ఇచ్చాడు. అయినా లాభం లేకపోయింది.

అయితే — పదోరోజు పోస్టులో శేషావతారం పేర ఉత్తరం వచ్చింది. అందులో ఇలా ఉంది—

"నీ మీద నా పగను సాధించానన్న తృప్తితోనే ఈ ఉత్తరం రాస్తున్నాను. నీ ముద్దుల కూతురు మంజుల ఇప్పుడు నా అధీనంలో ఉంది. ఇంకా— మీరింత కాలంగా నానా గడ్డీ కరిచి కూడబెట్టిన సొమ్మునంతా తనతో పాటు తీసుకొచ్చింది.

ఒక్క విషయం విను — మంజు మీద నాకు ఇష్టం ఉంది. కాని ఆ ఇష్టం పెళ్ళి చేసుకునేంతగా మాత్రం లేదు. నాకు మోజు తీరేంతవరకూ నీ కూతుర్ని వాడుకొంటాను. ఆ పైన వది లేస్తాను.

ఆ వదిలేయటం వూరికనే కాకుండా ఏదేనా, వ్యభిచార కొంపలో అమ్మేస్తాను. అలా అయితే... నాక్కొంత డబ్బూ కూడా వస్తుంది. ఏమంటావు...? మంచి ఆలోచన కదూ??

బయట జనాలి క్కూడా నీ కూతురు మీద మోజు తీరిన తరవాత ఆమె ఉనికి నీకు తెలియ పరుస్తాను. నీ అందాల కూతురి అవతారం అప్పుడు చూసుకొని కరువు తీరా ఏడుద్దువు గాని.

నా రక్తం పంచుకు పుట్టిన అక్కయ్యని మోసం చేసి, ఆమె అనాయకత్వాన్ని ఎన్ని విధాలుగానో మీరు అనుకూలంగా వాడుకొని నారెత్తిన నన్ను అమానుషంగా హింసించినందుకు మీకిదే శిక్ష.

— వరదరాజు"

కింద సంతకం ఉంది. ఫ్రమ్ అడ్రస్ కోసం చూశాడు. లేదు.

ఆవేదనతో కుప్ప కూలిపోయాడు శేషవతారం.

సరిగ్గా ఇదే సమయానికి —

పెళ్ళి పూలదండలతో రిజిస్ట్రార్ ఆఫీసులోంచి బయటకొచ్చారు మంజులా, వరదరాజులు.

కొద్ది నిముషాల క్రితమే చట్టబద్ధంగా వాళ్ళు భార్యాభర్తలయ్యారు.

కొత్త దంపతులిద్దరూ టాక్సీ ఎక్కి, తమ ఇనకు వెళ్తున్నప్పుడు వరదరాజుకి అకస్మాత్తుగా శేషావతారం గుర్తొచ్చాడు.

—'పూర్ ఫెలో ! తను రాసిన ఉత్తరం ఈ పాటికి అందే ఉంటుంది. అది చదివి గుండెలు బాదుకొంటూ ఉండొచ్చు. కొద్దిరోజులుపోతేగాని తన కూతురు ఎత్తబోయే వేశ్య అవతారాన్ని తలుచుకొని కుంగిపోతాడు తప్ప — మంజు ఇలా సగౌరవంగా అతనికి భార్య అవుతుందన్న తలంపే రాదు తనకి.

తనక్కావాల్సింది కూడా అదే!'

—మంజుని ఒళ్ళోకి లాక్కుంటూ గర్వంగా నవ్వుకొన్నాడు వరదరాజు. ✱


ఉచితం! ఉచితం !!

తెల్లమచ్చలు

మా చికిత్స ప్రారంభించగానే మచ్చల రంగులో మార్పు వస్తుంది. పరీక్షించి మా మందు ఎంత పని చేస్తుందో చూడండి. రోగ వివరాలు వ్రాసి ఉచితంగా ఒక ప్యాకెట్ మందు పొందండి.

LALIT AYURVEDIC
PHARMACY (AW)
P.O. Katri Sarai (GAYA)

